# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 21 | 25.09.2025 | గురువారం | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# 'హరిత' నమూనాలు అదరహో..!

▪ పూర్తయితే పాలకుర్తికి కొత్త శోభ

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రూ.25 కోట్లతో హరిత హోటల్ నిర్మించాలని 2023 ఆగస్టు 25న అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో నిధులు కూడా మంజూరయ్యాయి. హైదరాబాద్ లో టూరిజం శాఖ అధికారులు హోటల్ నిర్మాణ నమూనాలపై విస్తృతంగా చర్చించారు కూడా. చారిత్రక ప్రాంతంలో ఈ హోటల్ నిర్మాణం వల్ల సోమేశ్వరాలయ దర్శనానికి వచ్చే యాత్రికులు బస చేయడానికి అనుకూలంగా ఉంటుందని భక్తులు భావించారు. కానీ వారి ఆశలకు మోక్షం కలగలేదు. ఇప్పటికైనా అధికారులు హోటల్ నిర్మాణానికి చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పాలకుర్తి వాణి ప్రత్యేక ప్రతినిధి వివరణ కోరగా.. త్వరలోనే టూరిజం శాఖ అధికారులతో సమావేశమవుతామన్నారు. హరిత హోటల్ నిర్మాణ పనులు చేపట్టేలా చొరవ తీసుకుంటానని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో పనులు మొదలయ్యే అవకాశాల ఉన్నాయని భక్తులు భావిస్తున్నారు.

- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి

## నేటి నుంచి సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**



సాదా బైనామాల ద్వారా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసేందుకు ఈనెల 25 నుండి ధరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని పాలకుర్తి తహసీల్దార్ నాగేశ్వర చారి తెలిపారు. ఈ సందర్బంగా పాలకుర్తి తహసీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో 4678 ధరఖాస్తులు రైతుల నుండి అందినట్లు తెలిపారు. ఈ ధరఖాస్తులను ఈనెల 25 నుండి గ్రామాల వారిగా పరిశీలిస్తున్నట్లుగా తెలిపారు. 25న చెన్నూరు, అయ్యంగారిపల్లె, బొమ్మెరా, 26 న వావిలాల, ఈరవెన్ను, తిర్మలగిరి,27మంచుప్పుల ,కోతులాబాద్ మల్లెంపల్లె,29న గూడూరు,లక్ష్మినారాయణపురం, విస్నూర్,30న దర్దేపల్లె, మైలారం, శాతాపురం, 4వ తేదీన ముత్తారం ,తీగరం, తొర్రూర్,06న పాలకుర్తి , కొండాపురం, వల్మిడిలో పరిశీలిన జరుగుతుందని వెల్ల ఆయన అన్నారు. ధరఖాస్తు చేసుకున్న రైతులకు చెందిన భూమి వివరాలను పరిశీలించి అమ్మిన వ్యక్తులతో పాటు కొన్న వ్యక్తులకు నోటీసులను అందించడం జరుగుతుందన్నారు. సాదా బైనామా విధానం కేవలం పట్టాభూములకు మాత్రమే ర్తిస్తుందని, కోర్డుల పరిధిలో ఉన్న భూముల పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమన్నారు. ప్రభుత్వ భూములు సాదా బైనామా క్రింద రావని అందుకు ప్రత్యేక చట్టం ఉన్నట్లు తెలిపారు. అమ్మిన వ్యక్తికి తెలియకుండా రికార్డులను మార్చే అవకాశం ఎట్టిపరిస్థితుల్లో లేవన్నారు.

## తెలంగాణ పథకాలు దేశంలో ఎక్కడా లేవు

- 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలి?
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై చెక్కులు అందజేశారు. రఘునాథపల్లి మండలానికి 46మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కన్నాయిపల్లి నుంచి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరారు.

15ఏళ్ళు ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలని కడియం సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి 21నెలలోనే 1026కోట్ల నిధులు తీసుకువచ్చానన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్, ఎంపీడివో తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జయినిలో 'ఉదయం' మిత్రమండలి

**వరంగల్, పాలకుర్తి వాణి :** ఉదయం తెలుగు దినపత్రిక మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ 5వ ప్రత్యేక సమావేశం మధ్యప్రదేశ్ లోని ప్రముఖ శైవక్షేత్రం ఉజ్జయినిలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ త్వరలో ఉదయం మిత్ర మండలి సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఎదురైన సంఘటనలతో ఒక సావనీర్ తీయడానికి తీర్మానం చేశారు.ఈ సందర్భంగా వివిధ వృత్తులలో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు వివిధ సంస్థల ద్వారా రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందిన ఉదయం పూర్వ పాత్రికేయులు,ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కన్నా పరశురాములు, ఉదయం పూర్వా పాత్రికేయులు, కాజీపేట ఐటిఐ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర రావు, ఉజ్జయిని, ఓంకారేశ్వర జ్యోతిర్లింగాల సందర్శనతో పాటు, 5వ ప్రత్యేక సమావేశానికి సకల ఏర్పాట్లు చేసిన ఉదయం దిన పత్రిక పూర్వ సిబ్బంది సర్దార్ ఓంకార్ సింగ్, సంసార్ సింగ్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి అచ్యుత రఘునాథ్, సహాయ కార్యదర్శి ముల్లంగి మోహన్ రెడ్డి, ఈ.సి మెంబర్ అవారి వెంకటేశ్వర శర్మ, సభ్యులు రామ్మూర్తి,రవీందర్ రావు,శ్రీధర్,సదానందం, లక్ష్మణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## హోంగార్డ్ కు సీపీ సత్కారం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన రవికుమార్ ను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సత్కరించారు. సీపీ కార్యాలయములో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సిపి హోంగార్డ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నాగయ్య, ఆర్.ఐలు చంద్రశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.



## శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో..

■ **శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 3వ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, దేవగిరి శ్యాం కుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలకు భూమి పూజ

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని లక్ష్యంతో ఇందిరమ్మ పథకం అమలు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనీ,ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ దూలం సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేశ గాని కుమార్ స్వామి ,మసురం మనోహర్,ఎన్నం, శ్రీనివాస్, దేశ గాని సోమయ్య దేశ గాని శ్రీశైలం, పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** జాతీయ సేవా పథకం ఆవిర్భావం సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్థాపించి 56 ఏళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ గారి ఆశలమేరకు సామాజిక నిర్మాణంలో యువత ప్రధాన పాత్రధారులు కావాలని ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి ద్వారా జాతి పునర్నిర్మాణంలో యువత ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థులు చదువుకుంటూ సమాజ సేవ ద్వారా తమ వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పరచడమే దీని ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.



## బయపడకండి..

**ఈ బియ్యం ఆరోగ్యానికి మేలు!**

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి: వివిధ ఊర్లలలో పైచిత్రంలో కనిపిస్తున్న బియ్యంను చూసి ప్రజలు భయపడుతున్నారు. ఇవి ప్లాస్టిక్ బియ్యమని అపోహపడుతున్నారు. వీటిని ఫోర్టిఫైడ్ బియ్యం అంటారు. ఇవి రేషన్ షాపులలో పంపిణీ చేసే బియ్యములో కనిపిస్తుంటాయి. వీటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాధారణ బియ్యంలో కలుపుకొని వండుకొని ఆహారంలో తీసుకోవచ్చు. 100 కేజీలకు 01 కిలో చొప్పున ప్రభుత్వం కలిపి అందిస్తుంది. ఈ ఫోర్టిఫైడ్ బియ్యంలో B12 , ఫోలిక్ ఆసిడ్, ఐరన్ లాంటి విటమిన్లు ఉంటాయి. ఇవి చాలా ఆరోగ్యకరమైనవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

## నేడు గిరిజన సంఘాల నేతల సమావేశం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** రాష్ట్రంలో ST జాబితా నుండి లంబాడిలను తొలిగించాలనే ద్రోహుల కుట్రను తిప్పికొట్టాలని బంజారా సంఘం రాష్ట్ర నేత, బంజారా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు భానోత్ మహేందర్ నాయక్ తెలిపారు. లంబాడిలను సంఘటితం చేసి, జనగామ జిల్లాలోని అన్ని బంజారా కులసంఘాలను ఏకతాటి మీదికి తీసుకొచ్చి ఐక్యతను చాటిచెప్పేలా భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం గురువారం నియోజకవర్గ కేంద్రంలోని బంజారా భవన్లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని అందరూ హాజరైజేవంతం చేయాలని మహేందర్ కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341